ఎమ్మెల్సీలలో సామాజిక న్యాయానికే సీఎం ప్రాధాన్యత

విశాలాంధ్ర - కాకినాడ : ఇటీవల ప్రకటించిన 18 ఎమ్మెల్సీ స్థానాలకు గాను 4 నాలుగు మాత్రమే ఇతర వర్గాల వారికి కేటాయించి మిగిలిన 14ను సామాజిక న్యాయం కూర్చి ఆయా వర్గాలకు సీఎం జగన్ ఎమ్మెల్సీలుగా అధిక ప్రాధాన్యత ఇచ్చారని కాకినాడ సిటీ ఎమ్మెల్యే ద్వారంపూడి చంద్రశేఖర్ రెడ్డి, ఎమ్మెల్సీగా నూతనంగా ఎంపికైన

కర్రి పద్మశ్రీ పేర్కొన్నారు. బుధవారం కాకినాడలోని ఎమ్మెల్యే ద్వారంపూడి కార్యాలయంలో ద్వారంపూడి, పద్మశ్రీలు విలేకరుల సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ద్వారంపూడి మాట్లాడుతూ గవర్నర్ కోటాలో కాకినాడ నగరానికి చెందిన కర్రి పద్మశ్రీని ఎంపిక చేయడం కార్యకర్తకు ఒక మంచి గుర్తింపుగా అభివర్ణించారు. వైకాపా అధికారంలోకి రావడం కోసం పని చేసిన వారందరికీ సీఎం జగన్ గుర్తించి పదవులు ఇస్తున్నారని చెప్పారు. నూతన ఎమ్మెల్సీ కర్రి పద్మశ్రీ మాట్లాడుతూ సామాజిక న్యాయంలో భాగంగా సీఎం జగన్ మహిళలకు అధిక ప్రాధాన్యత ఇచ్చారన్నారు. తాను మహిళలకు స్వయం సమృద్ధి అభివృద్ధికి, పిల్లల ఉపాధి అవకాశాలకు తన వంతు కృషి చేస్తానన్నారు. ఈ సమావేశంలో నాయకులు కాటాడి జానకిరామ్, రాగిరెడ్డి చంద్రకళ దీప్తి, సుంకర శివప్రసన్న, మీసాల ఉదయ్ కుమార్, చోడిపల్లి సత్యప్రసాద్, కర్రి నారాయణ రావు, గోడి సత్యవతి తదితరులు పాల్గొన్నారు.

సేవలే సంతృప్తినిస్తాయి

విశాలాంధ్ర - కాకినాడ : చేసిన సేవలు మానవ జీవితంలో ఎంతో సంతృప్తినిస్తాయని పద్మశ్రీ పురస్కార గ్రహీత డాక్టర్ సంకురాత్రి చంద్రశేఖర్ అన్నారు. భారతదేశం లోని సుమారు 90 శాతం మంది ప్రజలు గ్రామీణ ప్రాంతాల్లో ఎటువంటి విద్య, వైద్యం, తాగునీరు ఇతర మౌలిక సౌకర్యాలు లేకుండా జీవనం సాగించడం పట్ల తాను ఎంతగానో ఆవేదన చెందినట్లు

ఆయన తన అభిప్రాయాన్ని వెల్లడించారు. మంగళవారం రాత్రి కాకినాడలోని రామారావు పేటలో ఉన్న లయన్స్ కమ్యూనిటీ హాల్లో డాక్టర్ చంద్రశేఖర్‌కు బాదం బాలకృష్ణ ఐ బ్యాంక్ ఆధ్వర్యంలో అభినందన సభ నిర్వహించారు. ఈ సందర్భంగా పద్మశ్రీ పురస్కార గ్రహీత చంద్రశేఖర్ మాట్లాడుతూ తాను విద్య, వైద్యం నిమిత్తం ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నానని చెప్పారు. తనకు పద్మశ్రీ పురస్కారం కేంద్ర ప్రభుత్వం ప్రకటించడం చాలా ఆనందంగా ఉందన్నారు. ఈ పురస్కారం తాను చేసిన సేవలకు చెందుతుందని, తనను ప్రోత్సహించిన వారికి ఆయన అభినందనలు తెలిపారు. అనంతరం డాక్టర్ సంకురాత్రి చంద్రశేఖర్ను శాలువ లతో సన్మానించి జ్ఞాపికను అందజేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ బాదం బాలకృష్ణ ఐ బ్యాంక్ అధ్యక్షుడు దాకమ్రి శంకర్, కార్యదర్శి బాదం బాలకృష్ణ, కొల్లేపల్లి మురళీకృష్ణ, దాసరి సాయి కృష్ణ, పైడా శ్రీరామ్, జీవీఎస్ గాంధీజీ, పైడా సోమేశ్వరరావు, పైడా వెంకటనారాయణ, డి విజయలక్ష్మి, అషిక, లయన్స్ క్లబ్, ఐ బ్యాంక్, కిరణ్ కంటి ఆసుపత్రి చెందిన వైద్యులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఓటమి భయంతోనే వైసీపీ రౌడీ మూకల దాడులు

విశాలాంధ్ర - కాకినాడ సిటీ : గన్నవరం టీడీపీ కార్యాలయంపై, తెదేపా నాయకులపై వైసీపీ అల్లరి రౌడీ మూకల దాడి పిరికిపంద చర్య అని మాజీ మేయర్, కాకినాడ జిల్లా తెలుగు మహిళా అధ్యక్షురాలు సుంకర పావని తిరుమల కుమార్ అన్నారు. గన్నవరం నియోజకవర్గంలో, వైసిపి అల్లరి మూకలు జరిపిన దుశ్చర్య సంఘటనలపై తీవ్రంగా స్పందించారు. ఓటమి భయంతోనే వైసీపీ రౌడీ మూకల దాడులతో రాష్ట్రంలో పోలీసు వ్యవస్థ ఉందా అనే అనుమానం కలుగుతోందన్నారు. రాష్ట్రంలో

జగన్ రెడ్డి రౌడీ పాలన కొనసాగిస్తున్నాడని, వైసీపీ పాలకులు రాష్ట్రాన్ని రావణకాష్టంగా మారుస్తున్నారని, లా అండ్ ఆర్డర్‌ను వైసీపీ ప్రభుత్వం తన చేతుల్లోకి తీసుకుందన్నారు. గన్నవరంలో జరిగిన దాడులన్నీ వైసిపి ప్రభుత్వ ప్రేరేపితమైన దాడులు గానే భావించాల్సి వస్తోందని సుంకర పావని అన్నారు. దాడులకు మూల సూత్రధారి అయిన గన్నవరం ఎమ్మెల్యే వంశీని తక్షణమే అరెస్ట్ చేయాలని సుంకర పావని తిరుమల కుమార్ డిమాండ్ చేశారు.

మహిళా పోలీసుల సంఘం అధ్యక్షురాలుగా ధనలక్ష్మి

విశాలాంధ్ర - కాత్రేనికోన : డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఏపీ విలేజ్ అండ్ వార్డు సెక్రటేరియట్ మహిళా పోలీస్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షురాలిగా దొంతి కుర్రు గ్రామ మహిళా పోలీస్ కొప్పిశెట్టి వెంకట ధనలక్ష్మి నియమితులయ్యారు. కమిటీ జనరల్ సెక్రెటరీగా అమలదాసు దుర్గమ్మ, ఉపాధ్యక్షురాలుగా బండారు మాధురి, కోశాధికారిగా విప్పర్తి శ్రీలత, అదనపు జనరల్ సెక్రటరీగా టి. రాజేశ్వరి ఎన్నికయ్యారు. మహిళా పోలీసుల సమస్యల పరిష్కారం సంక్షేమమే ధ్యేయంగా ఈ జిల్లా కమిటీ స్థాపించబడిందని

అధ్యక్షురాలు ధనలక్ష్మి తెలిపారు. మహిళా పోలీసుల సమస్యలు ఉన్నతాధికారులు ప్రజాప్రతినిధుల దృష్టికి తీసుకెళ్లేందుకు కృషి చేస్తామని ఆమె తెలిపారు .మంగళవారం గుంటూరులో జరిగిన రాష్ట్ర సంఘ సమావేశంలో జిల్లా కమిటీ ఎన్నికలు జరిగాయి.

వీరేశ్వరస్వామి సన్నిధిలో మంత్రి విశ్వరూప్

విశాలాంధ్ర - ఐ పోలవరం/మురమళ్ళ: మహాశివరాత్రి మహోత్సవాలను పురస్కరించుకొని మురమళ్ళ శ్రీ వీరేశ్వర స్వామి వారిని రాష్ట్ర రవాణా శాఖామాత్యులు శ్రీ పినిపే విశ్వరూప్ బుధవారం దర్శించు కొని ఆలయంలో ప్రత్యేక పూజలు జరిపారు. తొలుత వీరికి ఆలయ ఛైర్మన్ పెన్మత్స వాసురాజు, కార్యనిర్వహణాధికారి మాచిరాజు, లక్ష్మీనారా యణ, ఆలయ మర్యాద లతో ఘన స్వాగతం పలికారు. అనంతరం అర్చకులు ప్రత్యేక దర్శనం ఆనందించారు. దుశ్శాలువతో సత్కరించి స్వామి వారి స్వామి వారి చిత్రపటం ప్రసాదం అందించారు. అనంతరం వేద

ఆశీర్వచనం చేశారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కాళే రాజబాబు, లక్ష్మీనరసింహ స్వామి, దేవస్థానం ఛైర్మన్ కొలిశెట్టి గంగబాబు తదితరులు ఉన్నారు.

ప్రాక్టికల్స్ చూసి రాయిస్తామని వెయ్యి వసూలు

నారాయణ కళాశాలపై అధికారులకు ఏబీవీపీ ఫిర్యాదు

విశాలాంధ్ర - అమలాపురం : అమలాపురం నగరంలోని నారాయణ కళాశాలలో ప్రాక్టికల్స్ చూసి రాయిస్తామని వేయి రూపాయలు ఫీజు వసూలు చేస్తున్నట్లు నారాయణ కళాశాల విద్యార్థులు ఏబీవీపీ కార్యాలయంలో కంప్లైంట్ చేసారని ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బాలు బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో విమర్శించారు. కంప్లైంట్ తీసుకున్న ఏబీవీపీ కార్యకర్తలు ఈ సమస్యను ఉన్నత అధికారుల దృష్టికి తీసుకెళ్లి మీకు న్యాయం చేస్తామని ఏబివిపి కార్యకర్తలు నారాయణ కళాశాల విద్యార్థులకు హామీ ఇచ్చి పంపించారు. అఖిల భారతీయ

విద్యార్థి పరిషత్ కార్యకర్తలు డిఆర్ఓకి వినతి పత్రం ఇచ్చారు. ఈ సమస్యపై డిఆర్ఓ స్పందిస్తూ వెంటనే డీఐఈఓకి ఫోన్ చేసి ప్రాక్టికల్స్ చూసి రాయిస్తామని డబ్బులు వసూలు చేస్తున్నారని కంప్లైంట్ ఇవ్వడం జరిగింది. ఈ విషయంపై సమగ్ర విచారణ జరిపించాలని ఆదేశాలు ఇచ్చారు. ఈ సమస్య విషయంలో డిఐ ఏవో సమగ్ర విచారణ జరిపి కళాశాల మీద చర్యలు తీసుకోకపోతే తీవ్రస్థాయిలో ఉద్యమం ఉంటుందని ఏబీవీపీ కార్యాలయంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బాలు హెచ్చరించారు.

ఓపెన్ ఇంటర్ ప్రవేశానికి దరఖాస్తుల అవకాశం

విశాలాంధ్ర - ఆలమూరు : పదవతరగతి పాసైన తరువాత ఇంటర్మీడియట్లో చేరకుండా, ఇంటర్మీడియట్ చదువుతూ మధ్యలో మానేసిన విద్యార్థుల కోసం బోర్డు ఆఫ్ ఇంటర్మీడియట్ వారు ఏపీఓఎస్ఎస్ ద్వారా చదువుకునేందుకు అవకాశాలు కల్పించారని, ఓపెన్ స్కూల్ ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరంలో ప్రవేశాలకు దరఖాస్తు చేసుకోవాలని మండల కేంద్రమైన ఆలమూరు శివారు కొత్తూరు సెంటర్లో గల ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ఎస్వీ ప్రసాద్ రెడ్డి బుధవారం తెలియజేశారు. ఈ నెల 26వ తేదీలోపు దరఖాస్తులను స్థానిక కళాశాలలో, ఆన్‌లైన్ ప్రక్రియ ద్వారా విద్యార్థులు తమ దరఖాస్తును నమోదు చేసుకుని ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని కళాశాల ప్రిన్సిపాల్ తెలియజేశారు.

అభివృద్ధికి ఆటంకంగా ఎన్నికల కోడ్

గుత్తేదారుల్లో తీవ్ర నిరాశ

విశాలాంధ్ర బ్యూరో - రాజమహేంద్రవరం : ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ ఇప్పుడు సరైన సమయంలో అభివృద్ధికి ఆటంకంగా మారి నట్లుగా భావిస్తున్నారు. అంతంత మాత్రంగా జరుగుతున్న అభివృద్ధి పనులు ఒక్కసారిగా నిలిచిపోయాయి. ప్రతి ఏటా కేంద్ర నిధులు అనగా 14వ ఆర్థిక సంఘం కానీ 15వ ఆర్థిక సంఘం కాని విడుదల చేసే నిధులు ఏటేటా మార్చినెలాఖరి కల్లా వినియోగించు కోవలసిన అవసరం ఉంది. నిధులు ఉపయోగించకపోతే ఆ నిధులు వెనక్కి మరలే అవకాశం కూడా ఉంది. కావున ఏ ఏడు కేటాయించిన నిధులు ఆ సంవత్సరంలో పూర్తయ్యేలోగా తప్పనిసరిగా వినియోగించుకోవలసిన పరిస్థితి ఉంది.

అప్పటి వరకు పూర్తి చేసిన పనులకు సంబం ధించిన బిల్లులకు మార్చి లో బిల్లు తమ ఖాతాలోకిచెల్లిస్తారు అనే అభిప్రాయం గుత్తేదారులల్లో నాటుకు పోయింది. గుత్తేదారులు తమకు లభించిన పనులను జనవరి ఫిబ్రవరి మార్చి లో పూర్తిచేసి వాటికి సంబంధించిన బిల్లులను సంబంధిత డిపార్ట్మెంట్లకు సమర్పిస్తారు కానీ అనుకోకుండా వచ్చిన ఎం సి సి కోడ్ ఇప్పుడే పనులు మొదలు పెడదాం అనుకున్న గుత్తేదారుల్లో తీవ్ర నిరాశ మిగిల్చింది. పది నెలల పాటు మార్చి కోసం ఎదురుచూసి ఇప్పుడు ఎలక్షన్ కోడ్ రావడంతో ఏం చేయాలో తెలియక దిక్కుతోచని పరిస్థితి ఎదురైంది. కేంద్ర పనులతో పాటు అన్ని పనులకు మార్చి నెలాఖరు వరకు జరిగిన వాటికి బిల్లులు చెల్లిస్తారని ఒక నమ్మకం ఉండేది కానీ ప్రస్తుత ఎన్నికల కోడ్‌తో ఆ నమ్మకం పోయిందని గుత్తేదారులు వాపోతున్నారు. కనీసం ఇప్పటి వరకు టెండర్ ప్రక్రియ పూర్తి చేసుకుని ఉన్న పనులనైనా మొదలు పెట్టేందుకు అనుమతిస్తే బాగుండునని అంటున్నారు.

రాజకీయ నాయకుల విగ్రహాలకు ముసుగులు వేసినట్టుగా అభివృద్ధి పనులకు కూడా ముసుగులు పడినట్లేనని భావిస్తున్నారు. ఎన్నికల కోడ్‌కు ముందుగా అన్ని అనుమతులు లభించిన పనులకు ఆటంకం లేకుండా ప్రారంభించేలా నిబంధనలు సడలిస్తే అభివృద్ధికి సహకరించినట్టుగా అవుతుందని కోరుకుంటున్నారు.

ముఖ ఆధారిత హాజరుపై దృష్టి సారించాలి

విశాలాంధ్ర - కాకినాడ : జిల్లాలో ప్రభుత్వ ఉద్యోగులు నూరు శాతం ముఖ ఆధారిత హాజరు నమోదుకు అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డా కృతికా శుక్లా ఆదేశించారు. బుధవారం రాష్ట్ర ముఖ్యమంత్రి అదనపు కార్యదర్శి రేవు ముత్యాలరాజు. ఉన్నతాధికారులతో కలిసి అమరావతి నుంచి అన్ని జిల్లాల కలెక్టర్లు, జాయింట్ కలెక్టర్లతో ముఖ ఆధారిత హాజరుపై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌కు కాకినాడ కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టరు డా కృతికా శుక్లా, జాయింట్ కలెక్టరు ఎస్ ఇలక్కియ, జిల్లాస్థాయి అధికారులు హాజరయ్యారు. వీసీ అనంతరం కలెక్టర్.. అధికారులతో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ముఖ ఆధారిత హాజరు నమోదుపై ప్రత్యేకంగా దృష్టిసారించినందున

ప్రభుత్వ ఉద్యోగులు అందరూ తప్పనిసరిగా ముఖ ఆధారిత హాజరు నమోదు చేసేలా ఆయా విభాగాల అధిపతులు చర్యలు తీసుకోవాలన్నారు. వీసీలో జిల్లా రెవెన్యూ అధికారి కె శ్రీధర్‌రెడ్డి, జెడ్పీ సీఈవో ఎన్‌వీవీ సత్యనారాయణ, డీఆర్‌డీఏ, డ్వామా పీడీలు కె శ్రీరమణి, ఎ వెంకటలక్ష్మిబీ డీపీవో ఆర్ విక్టర్, డీఎఫ్‌వో ఐకేవీ రాజు తదితరులు హాజరయ్యారు. రాష్ట్ర మత్స్య శాఖ ముఖ్య కార్యదర్శి గోపాల కృష్ణ దివ్వేది కమిషనర్ కన్నబాబుతో కలిసి ఆక్వా జోన్ గుర్తింపుపై అన్ని జిల్లాల కలెక్టర్లు, జాయింట్ కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌కు కాకినాడ కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టరు డా కృతికా శుక్లా, జేసీ ఇలక్కియ, మత్స్య శాఖ అధికారులతో కలిసి హాజరయ్యారు. పర్యావరణ హితమైన సుస్థిర ఆక్వా కల్చర్‌ను ప్రోత్సహించడం, ఆక్వా ఉత్పత్తి, ఉత్పాదకతను పెంచడం, ఆక్వా కార్యకలాపాలు జరిగే ప్రాంతంలో మౌలిక వసతుల అభివృద్ధి తదితర లక్ష్యాలతో రాష్ట్ర ప్రభుత్వం 2019లో ఆక్వా జోన్‌లను నోటిఫై చేసింది. ఈ జోన్ పరిధి విస్తరణకు అవసరమైన సమగ్ర సర్వే, క్షేత్రస్థాయి పరిశీలనలపై సమావేశంలో చర్చించారు.

వాడపల్లిలో డ్రైనేజీ పనుల పరిశీలన

విశాలాంధ్ర - ఆత్రేయపురం : మండల కేంద్రంలో వాడపల్లి గ్రామంలోని డ్రైనేజీ వ్యవస్థ నిర్మాణం పనులను పరిశీలించడానికి ఎంపీడీవో నాతి బుజ్జి వాడపల్లి గ్రామంలో పర్యటించారు. డ్రైనేజీ వ్యవస్థ లేకపోవడంతో దళితవాడలోని గ్రామ ప్రజలు ఇప్పటి వరకు మురికి కూపంలో ఉన్నారు. 25 సంవత్సరాల కల నెరవేరడంతో గ్రామ ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తూ కృతజ్ఞతలు తెలిపారు. పూర్తిస్థాయిలో నిర్మాణ పనులు చేపట్టడానికి తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని బుజ్జి తెలిపారు. గ్రామ పంచాయతీ సెక్రటరీ విజయ్ కుమార్, సచివాలయ సెక్రెటరీ రాజకుమార్, ఇంజనీరింగ్ అసిస్టెంట్ వల్లీ, ఇందుగుల సూరి బాబు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

ఇజ్రాయెల్‌కు ఎమ్మెల్సీ పట్ల హర్షం

విశాలాంధ్ర - ముమ్మిడివరం : డా బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా నుండి బొమ్మి ఇజ్రాయెల్‌కు శాసన మండలి సభ్యులుగా ఎన్నుకోవడం మాదిగ జాతిలో స్వాతంత్రం వచ్చినంత ఆనందంగా ఉందని ముమ్మిడివరం నియోజకవర్గం యువ నాయకుడు బొమ్మి సురేష్ మాదిగ అన్నారు. గత ప్రభుత్వాలలో మునుపెన్నడు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రము లో

జరగలేని అద్భుతం ముఖ్య మంత్రి జగన్ మోహన్రెడ్డి నెరవేర్చారన్నారు. గత 75సం. క్రితం నుండి మాదిగ కులస్తులను ఏలిన ప్రభుత్వ ముఖ్య మంత్రులు అణిచివేతకు గురి చేశారు గాని, ప్రతీ కులానికి న్యాయం చేయాలనే మంచి మనస్సున్న నాయకుడు ఒక్క జగన్ మోహన్ రెడ్డి మాత్రమే అని వచ్చే 2024 ఎన్నికలలో మాదిగ ప్రజలందరూ కోనసీమ జిల్లా ఎమ్మెల్సీ బొమ్మి ఇజ్రాయిల్‌తో తిరిగి రెండవసారి జగన్మోహన్ రెడ్డిని సీఎం అధిష్టానం కైవసం చేసుకునే విధంగా కృషి చేస్తామన్నారు.

మధ్యాహ్న భోజన పథకంలో రాగి జావ

విశాలాంధ్ర - కరప : ప్రభుత్వం అమలు చేస్తున్న జగనన్న గోరుముద్ద పథకంలో భాగంగా ప్రభుత్వ స్కూళ్లలో చదువుతున్న విద్యార్థిని, విద్యార్థులకు రాగిజావను అందించనున్నారని మండల విద్యాశాఖ అధికారిని కెవి కృష్ణవేణి తెలిపారు. దీనిపై కరప మెయిన్ స్కూల్‌లో మాక్ డ్రిల్ నిర్వహించేందుకు జిల్లా మధ్యాహ్న భోజన అసిస్టెంట్ పథక సంచాలకులు నాగేశ్వరరావు పాల్గొని రాగిజావ పథకాన్ని ప్రారంభించారని తెలిపారు. మంగళవారం, గురువారం, శనివారం ఉదయం 8:45 నిమిషాలకు పిల్లలకు ఈ రాగిజావను అందించనున్నట్టు కృష్ణవేణి పేర్కొన్నారు. దీనివలన పిల్లల్లో పోషక ఆహారలోపానికి, ఎదుగుదలకు ఉపయోగపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు వడ్డీ వెంకటేశ్వరరావు, శ్రీరామ్, వీరభద్రావతి, అలీమ్, ప్రియా వాణి, అనిత, పలక రాజు, రాజబాబు ఎమ్మార్పీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

విలేకరి భార్య మృతి : పలువురి సంతాపం

విశాలాంధ్ర - ఆత్రేయపురం : మండల ప్రజాశక్తి విలేఖరి హనుమంతు ఏసు ప్రసాద్ సతీమణి శైలజ ఆదివారం అస్వస్థతకు గురై రాజమండ్రి ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందారు. లోల్ల గ్రామంలో విలేఖరి ఇంటి వద్ద

బుధవారం రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షులు బండారు సత్యానందరావు పరామర్శించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షించారు. ఆమె మృతి పట్ల మండల టిడిపి అధ్యక్షులు ముదునూరి వెంకట్ రాజు, ఎంపీటీసీ చిలువూరి బాబిరాజు, వాడపల్లి దేవస్థానం మాజీ ఛైర్మన్ కరుటూరి నరసింహారావు, నియోజకవర్గ పాత్రికేయులు బృందం, ఆత్రేయపురం ప్రెస్ క్లబ్ సభ్యులు తదితరులు ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షించారు.

సామాన్యుడికి ఎమ్మెల్సీ పదవినిచ్చిన ఘనత జగన్‌ది

విశాలాంధ్ర - అమలాపురం : సామాన్యుడనైన తనను శాసన మండలి వరకు తీసుకెళ్లిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి కే దక్కుతుందని శాసనమండలి వైఎస్ ఆర్‌సిపి అభ్యర్థి బొమ్మి ఇజ్రాయిల్ అన్నారు. ఏమ్మెల్సీ స్థానాల్లో సామాజిక న్యాయం పాటించిన ఏకైక ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అని, అన్ని వర్గాల సమస్యలను క్షుణ్ణంగా పరిశీలించి ఇచ్చిన ప్రతీ హామీని పాటిస్తూ అమలు చేస్తున్న ముఖ్యమంత్రి జగన్. ఇది అసలైన సామాజిక న్యాయం. ఇదే డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోరుకున్న సామాజిక న్యాయం 2014లో చంద్రబాబు నాయుడు ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో మాదిగలకు ఎమ్మెల్యేస్థానం కేటాయిస్తానన్న మాట నిలబెట్టుకోలేకపోయారు. ఇక చంద్రబాబును నమ్మే పరిస్థితిలో దళితులమైన మేము లేము. మేమంతా జగన్‌వెంటే ఉన్నామన్నారు. తనకు ఎమ్మెల్సీ వంటి పదవి ఇచ్చేలా కృషిచేసిన రాష్ట్ర రవాణాశాఖ మంత్రి పినిపే విశ్వరూప్, ఎంపీ చింతా అనురాధ, బాపట్ల ఎంపీ నందిగం సురేష్‌కి తనకు సహకరించిన ప్రతీ నాయకునికి కృతజ్ఞతలు తెలిపారు.

100 లీటర్ల బెల్లపు ఊట ధ్వంసం

విశాలాంధ్ర - ప్రతిపాడు : కాకినాడ జిల్లా ఎస్పీ ఎం. రవీంద్రనాథ్ బాబు ఆదేశాల మేరకు ప్రత్తిపాడు మండలం పెద్ద శంకర్ల పూడి గ్రామంలో సారా కాస్తున్నారన్న సమాచారం రావడంతో ప్రత్తిపాడు సబ్ ఇన్స్పెక్టర్ పవన్ కుమార్ సారా బట్టీ పై బుధవారం దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో 100 లీటర్ల బెల్లపూట ధ్వంసం చేసి, 10 లీటర్ల సారాని స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై పవన్ కుమార్ తెలిపారు. ఈ దాడుల్లో పోలీస్ సిబ్బంది కూడా పాల్గొన్నారు.

బాధితులకు అండగా బత్తుల దంపతులు

విశాలాంధ్ర - సీతానగరం/కోరుకొండ : జనసేన నాయకులు బత్తుల దంపతులు బాధితులకు అండగా నిలిచారు. కోరుకొండ మండలంలో కోటికేశవరం గ్రామానికి చెందిన దళిత యువకుడు బూల రాంబాబు కొద్దిరోజుల క్రితం కాంట్రాక్టర్ దగ్గర కూలి పని చేస్తూ మట్టిబెల్లలు విరిగిపడి మృతి చెందిన సంగతి తెలిసిందే. వారి తరుపున బత్తుల బలరామకృష్ణ పోరాటం చేసి కాంట్రాక్టర్ దగ్గర నుండి 6 లక్షల రూపాయలు అందేలా చేశారు. ఇప్పుడు అదే కుటుంబానికి బత్తుల వెంకటలక్ష్మి లక్ష రూపాయల ఆర్థిక సహాయం అందచేశారు. మహాశివ రాత్రి పర్వదినాన కోరుకొండ మండలంలో దోసకాయల పల్లి గ్రామానికి చెందిన యువకులు ఓలేటి అరవింద్ (20), ఎస్‌కె లుక్మన్ (19), పెద్దిరెడ్డి రాంప్రసాద్ (18) గోదావరి నదిలో స్నానం చేస్తూ ప్రమాదవ శాత్తు మృతి చెందారు. వారి కుటుంబాలకు ఒక్కో కుటుంబానికి 10వేల రూపాయల చొప్పున బత్తుల దంపతులు ఆర్థిక సహాయం అందచేశారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు, జన సైనికులు పాల్గొన్నారు.

కవలల దినోత్సవం

విశాలాంధ్ర-దేవరపల్లి: దేవరపల్లి భాష్యం స్కూల్లో బుధవారం కవలల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సంద ర్భంగా భాష్యం స్కూల్ ప్రిన్సిపాల్ పి పేరయ్య నాయుడు మాట్లాడుతూ తమ పాఠశాలలో 11

కవలల జంటలు ఉన్నా రని వారిలో అనీష్ శ్రీ వర్షిత కవల జంటల పుట్టినరోజు రావటం విశేషం అన్నారు. ప్రపంచంలో మొట్టమొదటిసారి కవలల దినోత్సవం పోలెండు వారు 1976లో నిర్వహించారని మోజేష్ ఆరన్ విల్ కాక్స్ అనే కవల సోదరులు గౌరవార్థం ఫిబ్రవరి 22వ తేదీన ప్రపంచ వ్యాప్తంగా అనేక దేశాల్లో పాటిస్తున్నారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కవల జంటలు కుష్వితే కుందన భవ్యలక్ష్మి భవ్య ఉమా దే రాజ్ దినేష్ చేతన్ లలిత సుప్రజా సాహిత్య మోక్షిత మోక్షజ్ఞ ఉమాశ్రీ ఉషాశ్రీ రామ్ లక్ష్మణ్ అనీషా శ్రీ వర్షిత జయరాం లక్ష్మీ ప్రియా మణి సాయి జోష్ణ పాల్గొనగా చాంప్స్ ప్రిన్సిపాల్ షబానా ఉపాధ్యాయులు ఉపాధ్యాయుల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర గోదావరి జిల్లా

కాకినాడ, తూర్పుగోదావరి, కోనసీమ

జూనియర్ లాయర్లకు వైఎస్ఆర్ లా నేస్తం

విశాలాంధ్ర - అమలాపురం : వైఎస్ఆర్ లా నేస్తం పథకం కింద, ప్రభుత్వం జూనియర్ లాయర్లకు స్టైఫండ్‌గా ప్రతి నెలా ఆర్థిక సహాయం రూ.5వేలు అందిస్తోందని జిల్లా జాయింట్ కలెక్టర్ ధ్యానచంద్ర పేర్కొన్నారు. బుధవారం ముఖ్యమంత్రి అమరావతి నుండి లా నేస్తం పథకం లబ్ధిని ప్రత్యక్ష

నగదు బదిలీ ద్వారా బటన్ నొక్కి లబ్ధిదారుల ఖాతాలకు జమ చేశారు. ఈ కార్యక్రమానికి స్థానిక కలెక్టరేట్ నుండి జిల్లా జాయింట్ కలెక్టర్ పాల్గొని, మాట్లాడుతూ న్యాయవాదులకు ఆర్థిక భద్రత కల్పించడమే ఈ పథకం ప్రధాన ఉద్దేశమన్నారు. బార్ కౌన్సిల్లో ఎన్రోల్మెంట్ కాబడిన జూనియర్ లాయర్ల దరఖాస్తులను పరిశీలించి డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలో నూతనంగా జిల్లా ఏర్పడిన తరువాత 29 మంది జూనియర్ లాయర్లను ఈ పథకానికి ఎంపిక చేసినట్టు తెలిపారు. దరఖాస్తుదారు న్యాయ శాస్త్రంలో బ్యాచిలర్ డిగ్రీని కలిగి వయసు 35 సంవత్సరాలలోపు ఉండాలన్నారు. 2016 సంవత్సరం నుండి ఉత్తీర్ణులైన తాజా న్యాయ పట్టభద్రులు మాత్రమే అర్హులు. ప్రాక్టీస్ ప్రారంభించి, ప్రాక్టీస్‌లో మొదటి మూడు సంవత్సరాలు పూర్తి చేయని జూనియర్ న్యాయవాదులు స్టైఫండ్‌కు అర్హులని తెలిపారు. ఈ కార్యక్రమంలో జూనియర్ లాయర్లు తదితరులు పాల్గొన్నారు.

కేసుల నమోదు దుర్మార్గపు చర్య

విశాలాంధ్ర - అనపర్తి : ఏపీలో పోలీస్ శాఖ వైసీపీలో విలీనం చేశారేమో అనే అనుమానం కలుగుతోందని పోలీసు శాఖ ఉనికిని కోల్పోతున్నదని రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షులు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి అసహనం వ్యక్తం చేశారు. బుధవారం రామవరం లో నల్లమిల్లి విలేకరులతో మాట్లాడుతూ గన్నవరం టిడిపి

కార్యాలయానికి వైసిపి నాయకులు నిప్పు పెడితే తిరిగి టిడిపి నేతలు పట్టాభి సహా మరో పదకొండు మందిపై హత్యాయత్నం కేసులు నమోదు చేయడం దుర్మార్గమైన చర్య అన్నారు. పోలీసు శాఖ పూర్తిగా నిర్వీర్యమైపోయిందని, వైసిపికి అనుబంధ సంస్థగా పనిచేస్తుందంటూ రామకృష్ణారెడ్డి విమర్శించారు. తక్షణమే గవర్నర్ జోక్యం చేసుకుని అరాచక విధానాలను అరికట్టాలని రామకృష్ణారెడ్డి విజ్ఞప్తి చేశారు.

బీసీల అభివృద్ధికి పెద్దపీట

విశాలాంధ్ర - గోపాలపురం : బీసీల అభివృద్ధికి పెద్దపీట వేసిన ఘనత ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికే దక్కిందని ఆంధ్రప్రదేశ్ బీసీ చైతన్య సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వెలగల దుర్గారావు అన్నారు. బుధవారం గోపాలపురం ప్రెస్ క్లబ్ ప్రాంతీయ కార్యాలయంలో తిరుమల తిరుపతి దేవస్థానం ద్వారకాతిరుమల(చిన్న తిరుపతి) పాలకమండలి డైరెక్టర్‌గా నియమితులైన తాడింకి గంగరాజును

వెలగల దుర్గారావు, బీసీ నాయకులు శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. అనంతరం పాత్రికేయులతో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం బీసీలకు అధిక ప్రాధాన్యత ఇచ్చి అన్ని రంగాలలో సహకార అందించడం అభినందనీయ మన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ నాయకులు పట్టపగలు శ్రీనివాసరావు, దూలం ముత్తయ్య నాయుడు, బాలిన సత్యనారాయణ, వారపు శశి కుమార్, తాడింకి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

సెపక్‌తక్రలో ప.గో. జిల్లాకు ప్రథమస్థానం

విశాలాంధ్ర - దేవరపల్లి: ఈనెల 19వ తేదీన అనంతపురం జిల్లా ఉరవకొండ లో జరిగిన ఎస్ జి ఎఫ్ అండర్ 17 సెపక్ తక్ర క్రీడలో పశ్చిమగోదావరి జిల్లా జట్టు రాష్ట్రస్థాయిలో ప్రథమ స్థానం కైవసం చేసుకుందనే దేవరపల్లి భాష్యం స్కూల్ ప్రిన్సిపాల్ ప్రిన్సిపాల్ పి పేరైనాడు తెలిపారు బుధవారం భాష్యం స్కూల్లో అభినందన సభ జరిగింది. క్రీడాకారుడు ఎస్.

సాయిబాల వెంకట్‌తో పాటు మిగిలిన జట్టు సభ్యులు వై.విశ్వాస్ పాల్, బి. చరణ్ తేజ, దుర్గాప్రసాద్ లను వ్యాయామ ఉపాధ్యాయుడు జె. దుర్గాప్రసాద్ భాష్యం స్కూల్ జోనల్ ఇన్‌చార్జి జేఎస్ సత్యనారాయణ, ప్రిన్సిపాల్ పేరయ్య నాయుడు, షేక్ షబానా, పాఠశాల సిబ్బంది, విద్యార్థులు అభినందించారు.

నిర్మలా కుమారి కుటుంబ సభ్యులకు సత్యానందరావు పరామర్శ

విశాలాంధ్ర - ఆలమూరు : ఇటీవల గుండెపోటుతో అకాల మరణం చెందిన వైసీపీ మహిళా నేత కొల్లి నిర్మల కుమారి కుటుంబ సభ్యులను బుధవారం తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే బండారు సత్యానందరావు మండల నాయకులతో కలిసి పరామర్శించారు. ముందుగా నిర్మల కుమారి చిత్రపటానికి పూలమాలలు

వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ సందర్భంగా బండారు మాట్లాడుతూ నిర్మల కుమారి మరణ వార్త తీవ్ర దిగ్భ్రాంతికి గురి చేసిందన్నారు. కుటుంబ సభ్యులకు తెలుగుదేశం పార్టీ ఎప్పుడు అండగా ఉంటుందన్నారు. ఆయన వెంట సలాది నాగేశ్వరరావు, వైట్ల శేషుబాబు, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర లీగల్ సెల్ కార్యదర్శి కప్పల సునీల్, ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కొమ్ము నారాయడు, సిర్రా నాగరాజు, తేజ, లంక వినయ్, తదితరులు పాల్గొని ఆమె మృతికి సంతాపం వ్యక్తం చేసి నివాళులర్పించారు.

అరకొరగా చెత్త తొలగింపు

విశాలాంధ్ర - సీతానగరం : అరకొరగా చెత్త తొలగింపుతో అధికారులు చేతులు దులుపుకున్నారు. మండలంలో నూతనంగా ఏర్పడిన చీపురుపల్లి పంచాయతీ పరిధిలో స్వచ్ఛ భారత్‌కు తూట్లు అని విశాలాంధ్ర పత్రికలో వచ్చిన వార్తకు పంచాయతీ అధికారులు స్పందిస్తూ రోడ్డు పక్కన ఉన్న చెత్తను తొలగించడం పోయి ఉన్న చెత్తకు నిప్పు పెట్టారు.

దీనిలో ఉన్న ప్లాస్టిక్ వ్యర్థాల వల్ల పొగ ఏర్పడి చుట్టు పక్కల ప్రజలకు ఇబ్బందిగా మారింది. అదే రహదారిలో వేరే చోట ఉన్న చెత్తను కూడా తొలగించ లేదు అని ప్రజలు ఆరోపిస్తున్నారు.

దీని పై అధికారులు చర్యలు చేపట్టి శుభ్రంగా చెత్తను తొలగించి దుర్వాసన రాకుండా బ్లీచింగ్ పౌడర్ వేయాలని ప్రజలు కోరుతున్నారు.

నైపుణ్యాలతోనే పోటీ పరీక్షలలో విజయం

విశాలాంధ్ర - ఏలూరు : నారాయణపురం శ్రీఅరవింద శత జయంతి ప్రభుత్వ డిగ్రీ కళాశాల గణిత శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో విశ్లేషణ నైపుణ్యాలపై ఒకరోజు కార్యశాల నిర్వహించారు. సభకు అధ్యక్షత వహించిన ప్రిన్సిపాల్ డాక్టర్ టి.కే విశ్వేశ్వరరావు మాట్లాడుతూ విశ్లేషణ నైపుణ్యాల ద్వారా అనేక సమస్యలకు పరిష్కార మార్గాలు కనుక్కోవచ్చని అన్నారు. కళాశాల గణిత శాస్త్ర అధ్యాపకులు డాక్టర్ పి.బాబురావు మాట్లాడుతూ ఆధునిక కాలంలో ఉద్యోగ అవకాశాలను అందిపుచ్చుకోవడానికి ఇటువంటి నైపుణ్యాలు ఎంతో అవసరం అన్నారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన విజయవాడ పి.బి సిద్ధార్థ కళాశాల గణిత శాస్త్ర అధ్యాపకులు శ్యాం బాబు మాట్లాడుతూ సాఫ్ట్వేర్ రంగంలో, పోటీ పరీక్షల్లో విజయం సాధించాలంటే విశ్లేషణ నైపుణ్యాలు ఎంతో అవసరమని తెలియజేసి విద్యార్థులకు వాటిలో గల మెళకువలను, నైపుణ్యాలను సాధించడంలో పాటించాల్సినటువంటి పద్ధతులను వివరణాత్మకంగా తెలిపి విద్యార్థుల చేత సాధన చేయించారు. ఈ కార్యక్రమంలో శ్రీ డి రెడ్డయ్య ,డాక్టర్ కొండా రవి తదితర అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

24న జాన్ గూటెన్ బర్గ్ జయంతి వేడుకలు

విశాలాంధ్ర - తాడేపల్లిగూడెం : ఈ నెల 24వ తేదీన బి.వి.ఆర్. కళాకేంద్రంలో ప్రింటర్స్ డే సందర్భంగా అచ్చు యంత్రం పితామహుడు జోహన్నెస్ గూటెన్ బర్గ్ జయంతి కార్యక్రమం ఘనంగా నిర్వహిస్తున్నామని తాడేపల్లిగూడెం మాస్టర్ ప్రింటర్స్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు వగ్రి సత్యనారాయణ, నేదూరి స్వామిలు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. గూటెన్ బర్గ్ జయంతి సందర్భంగా బి.వి.ఆర్. కళాకేంద్రం నుండి పడాల వృద్ధాశ్రమం వరకు బైక్ ర్యాలీ నిర్వహించనున్నట్టు తెలిపారు. అనంతరం వృద్ధులకు అన్నదాన కార్యక్రమం పండ్లు పంపిణీ చేస్తామన్నారు. ఏళ్ళతరబడి వృత్తిమీద ఆధారపడి జీవనం కొనసాగిస్తున్న ప్రింటింగ్ ప్రెస్ సభ్యులకు సన్మానం నిర్వహిస్తామన్నారు. ప్రింటింగ్ ప్రెస్ యజమానులు, సిబ్బంది, సభ్యులు అందరూ కలిసి ఈ కార్యక్రమంలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. స్వచ్ఛందంగా సభ్యులందరూ పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేసి అసోసియేషన్ ఐక్యతను చాటుకోవాలని కోరారు.

కన్నెగంటి నివాళి కార్యక్రమాలు ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలి

విశాలాంధ్ర-కొయ్యలగూడెం: ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుడు, పుల్లరి ఉద్యమ కారుడు కన్నెగంటి హనుమంతు జయంతి, వర్ధంతి కార్యక్రమాలు ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని కాపు సేవ సంఘం పేర్కొంది. గుంటూరు జిల్లాకు కన్నెగంటి హనుమంతు జిల్లాగా నామకరణం చేయాలని కాపు సంక్షేమ సేన డిమాండ్ చేసింది. కన్నెగంటి హనుమంతు నివాళి కార్యక్రమం బుధవారం గణేష్ సెంటర్లో కాపునేత చోడిపిండి సుబ్రహ్మణ్యం ఆధ్వర్యంలో నిర్వహించారు. జాతిపిత మహాత్మా గాంధీ ప్రేరణతో సహాయ నిరాకరణ ఉద్యమాన్ని నిర్వహించడంతోపాటు నాటి గుంటూరు జిల్లా పల్నాడు లో పుల్లరి ఉద్యమాన్ని ధీరోధాతంగా నిర్వహించి బ్రిటిష్ పాలకుల గుండెల్లో గుబులు పుట్టించారన్నారు. విప్లవ జ్యోతి అల్లూరి సీతారామరాజు సైతం తనకు కన్నెగంటి హనుమంతు స్ఫూర్తిగా నిలిచినట్లు స్వాతంత్రోద్యమ చరిత్రలో పేర్కొన్నారని, అటువంటి మహనీయుని ప్రజలు స్మరించుకునేలా ప్రభుత్వం కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు. ఈ సందర్భంగా కన్నెగంటి చిత్రపటానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. కాపు సంఘం నేతలు మేకల అన్నవరం, దుగ్గిన శ్రీను, సంకు మధు, సంకుకొండ, ఐవి అప్పారావు, మేడిన కన్నయ్య, కూచి మంచి శ్రీనివాస్ నాయుడు, నక్కా బాబి, సింగలూరి సాగర్ బాబు, వీరాస్వామి, నాని, తదితరులు పాల్గొన్నారు.

శ్రీచైతన్యలో నాసా ప్రాజెక్టు ఆవిష్కరణ

విశాలాంధ్ర -ఏలూరు : స్థానిక బాలాజీ నగర్ శ్రీ చైతన్య పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు మంత్రి సత్య నారాయణ ఆధ్వర్యంలో విద్యార్థులు తయారుచేసిన నాసా ప్రాజెక్టులను ప్రభుత్వ పరీక్షల సహాయ కమిషనర్ శ్రీకాంత్ బుధవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అద్భుత ప్రగతిని ప్రతిభను కనపరచిన విద్యార్థులను శ్రీకాంత్ అభినందించారు. మంత్రి సత్యనారాయణ మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు అన్ని రంగాలలో ప్రావీణ్యత సంపాదించాలని కోరారు.ఈ కార్యక్ర మంలో డీన్, ప్రీప్రైమరీ, ప్రైమరీ ఇన్చార్జులు, ఉపాధ్యాయ, ఉపాధ్యాయేతర,సిబ్బంది, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

పరీక్షల మెటీరియల్ అందజేత

విశాలాంధ్ర - గోపాలపురం : స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థినీ విద్యార్థులకు,ఆ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పనిచేస్తున్న ఆంగ్ల అధ్యాపకులు, ఈదూరి గంగరాజు తన సొంత ఖర్చులతో విద్యార్థిని, విద్యార్థు లకు",స్టడీ మెటీరియల్" వితరణ ఇచ్చారు. ఈ సందర్భంగా కళాశాల ప్రధానాచార్యులు పి.రఫిక్ అహ్మద్,మిగిలిన అధ్యాపక సిబ్బంది,ఆంగ్ల అధ్యాపకులు ఈదూరి గంగరాజును ప్రత్యేకంగా అభినందించారు. సొంత లాభం కొంత మానుకొని పొరుగు వారికి సహాయపడటం అనేది అధ్యాపకులు ఈదూరి గంగరాజు అక్షరాల ఆచరణ రూపంలో పాటిస్తున్నారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కళాశాల తెలుగు లెక్చరర్ డాక్టర్, గోవాడ జాన్ పీటర్ జి. నిర్మల కుమారి (చరిత్ర) అధ్యాపకురాలు,పి.రత్న కుమారి (అర్థశాస్త్రం) ఎం.వీ.డీ, భవాని,(రాజనీతి శాస్త్రం) అప్పారావు (భౌతిక శాస్త్రం) కే.అప్పాజీ,దుర్గ, విద్యార్థిని,విద్యార్థులు" ఆంగ్ల మెటీరియల్" పంపిణీలో పాల్గొన్నారు.

టీడీపీ విజయానికి కృషి చేయండి

విశాలాంధ్ర - కొయ్యలగూడెం : తెలుగుదేశం పార్టీ విజయానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని టీడీపీ కొయ్యలగూడెం మండల ఉపాధ్యక్షుడు నిమ్మగడ్డ రవీంద్రనాథ్ పార్టీ నాయకులకు, కార్యకర్తలకు పిలుపునిచ్చారు. మండలంలో సరిపల్లి గ్రామ కమిటీ అధ్యక్షుడు కంకిపాటి బాబురావు ఆధ్వర్యంలో సరిపల్లి గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న గ్రామాలలో ఓటర్లు 3,300 మంది ఉండగా, మండల ఇన్చార్జి నిమ్మగడ్డ రవీంద్రనాథ్ పర్యవేక్షణలో 33 మంది సెక్షన్ ఇన్చార్జిలను ఏర్పాటు చేసినట్టు బాబురావు తెలిపారు. రవీంద్రనాథ్ మాట్లాడుతూ రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీని అత్యధిక ఓట్ల మెజార్టీతో గెలిపించి చంద్రబాబుని మరలా రాష్ట్ర ముఖ్యమంత్రిగా నియమించుకోవడానికి ప్రతి ఒక్కరూ సమిష్టిగా కృషి చేయాలని, పార్టీ విజయానికి నాయకులు కార్యకర్తలు ఒక సైనికుడిలా పని చేయాలని రవీంద్రనాథ్ సెక్షన్ ఇన్చార్జిలకు తెలిపారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇన్చార్జి పారేపల్లి నరేష్, తదితరులు పాల్గొన్నారు.

కొండాలమ్మ సేవలో జయమంగళ

విశాలాంధ్ర-మండవల్లి: ప్రముఖ పుణ్యక్షేత్రంగా విరాజిల్లుతున్న వేమవరంలోని కొండాలమ్మ తల్లిని కైకలూరు నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు జయమంగళ వెంకటరమణ బుధవారం దర్శించుకున్నారు. అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రజలందరు సుఖసంతోషాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. తొలుత ఆలయ పెద్దలు జయమంగళకు ఘనస్వాగతం పలికారు.పర్యటనలో జయమంగళ అభిమానులు పాల్గొన్నారు.

ఈ క్రాప్, ఈకేవైసీ చేయించుకుంటేనే ధాన్యం కొనుగోలు

విశాలాంధ్ర - తాడేపల్లిగూడెం రూరల్ : గ్రామాల్లోని రైతులు రైతు భరోసా కేంద్రాల వద్దకు వెళ్ళి ఈ క్రాప్, ఈ.కె.వై.సి. చేయించుకుంటేనే వచ్చే వరి పంట కు సంబంధించిన ధాన్యాన్ని కొనుగోలు చేస్తామని మండల వ్యవసాయ అధికారి ఆర్.ఎస్.ప్రసాద్ అన్నారు. బుధవారం పట్టింపాలెం, వీరంపాలెం, జగన్నాధపురం గ్రామాల్లో జరుగుతున్న ఈ క్రాఫ్, ఈ.కె.వై.సి. నమోదు కార్యక్రమాన్ని ఆయన పరిశీలించి రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి ప్రసాద్ మాట్లాడుతూ మండలంలో నూటికి నూరు శాతం ఈ క్రాప్ నమోదు పూర్తయ్యిందన్నారు. ఈ.కె.వై.సి. 95 శాతం మాత్రమే పూర్తయ్యిందన్నారు. మిగిలిన 5 శాతం ఈ నెల 25 లోపు పూర్తి ఈ.కె.వై.సి. పూర్తి చేయించుకోవాలని రైతులకు సూచించారు. రైతు భరోసా కేంద్రాల వద్దకు వెళ్ళి రైతులు వేలిముద్రలు వేయాలని తెలిపారు. ఈ క్రాప్, ఈ.కె.వై.సి. సక్రమంగా పూర్తయితేనే ధాన్యం కొనుగోలు చేస్తామని తెలిపారు. రైతులకు సంబంధించిన ఫోన్ నెంబరు కు ఆధార్ లింకు అయి ఉండాలని సూచించారు. ఈ.కె.వై.సి. పూర్తికాని రైతులు సంబంధిత రైతు భరోసా కేంద్రాల వద్దకు వెళ్ళి అగ్రికల్చరల్ అసిస్టెంట్లను కలవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది, రైతులు తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే అభ్యర్థిగా నాన్ లోకల్ వ్యక్తి వద్దు ? లోకల్ వ్యక్తి ముద్దు

విశాలాంధ్ర-జంగారెడ్డిగూడెం: చింతలపూడి ఎమ్మెల్యే అభ్యర్థిగా నాన్ లోకల్ అభ్యర్థిని నియమించవద్దని స్థానికులనే నియమించాలని టీడీపీ మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు గొల్లమందల శ్రీనివాసరావు అన్నారు. గుర్వాయిగుడెంలోని మండల టిడిపి కార్యాలయంలో మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు గొల్లమందల శ్రీనివాసరావు అధ్యక్షతన సమావేశం జరిగింది.ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ చింతలపూడి నియోజకవర్గానికి ఎమ్మెల్యే టిక్కెట్ ఆశిస్తున్న వారిలో నాన్ లోకల్ నుండి వస్తున్న వ్యక్తులకు చింతలపూడి నియోజకవర్గంలో ఉన్న ప్రధాన సమస్యలు అంతగా తెలియదన్నారు. గ్రామాల్లో,వార్డుల్లో పార్టీ కోసం అహర్నిశలు కష్టపడుతున్న స్థానిక నాయకులు,కార్యకర్తలు వారికి తెలియకపోవడం వల్ల ఇబ్బందులు ఎదురవుతాయని అన్నారు. చింతలపూడి నియోజకవర్గంలో పుట్టి, పెరిగి ఇక్కడ రేషన్ కార్డ్,ఆధార్ కార్డు కలిగి,నియోజకవర్గ సమస్యలు,పరిస్థితి తెలిసిన లోకల్ అభ్యర్థికే ఎమ్మెల్యే అభ్యర్థిగా అధిష్టానం టికెట్ ను ఖరారు చేయాలని పార్టీ అధిష్టానానికి తెలియచేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో టిడిపి జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి బొబ్బర రాజ్ పాల్ కుమార్,రాష్ట్ర కార్యనిర్వా హక కార్యదర్శి పాతూరి అంబేద్కర్,రాష్ట్ర మహిళా కార్యనిర్వాహక కార్యదర్శి పగడం సౌభాగ్యవతి తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి సైన్స్ ఫెయిర్‌కు లక్కవరం విద్యార్థి

విశాలాంధ్ర-జంగారెడ్డిగూడెం: రాష్ట్రస్థాయి సైన్స్ ఫెయిర్ కి జంగారెడ్డి గూడెం మండలం లక్కవరం లోని శ్రీ రాజా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 9 వ తరగతి విద్యార్థి పోతన మహేష్ ఎన్నికయ్యాడు.ఈ నెల 20,21వ తేదీల్లో ఏలూరు లోని కస్తూరిబా మున్సిపల్ బాలికోన్నత పాఠశాలలో జరిగిన జిల్లా స్థాయి సైన్స్ ఫెయిర్ పోటీలలో సాఫ్ట్వేర్ యాప్స్ విభాగంలో పోతన మహేష్ ప్రథమ స్థానం సాధించాడు. ఈనెల 27, 28 తేదీలలో విజయవాడలో జరిగే రాష్ట్రస్థాయి సైన్స్ ఫెయిర్ పోటీల్లో ఈ విద్యార్థి పాల్గొననున్నాడు. రాష్ట్ర స్థాయి సైన్స్ ఫెయిర్ కు ఎంపికైన విద్యార్థికి ఎంపీపీ కొదమ జ్యోతి,లక్కవరం గ్రామ సర్పంచ్ గే గెల్లా వెంకటరమణ, ఎంపీటీసీ వెంకట మోహన్ రెడ్డి, పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ చిల్లా దుర్గారెడ్డి ఇన్చార్జ్ ప్రధానోపాధ్యాయులు టి .ఆనంద్ కుమార్ ఉపాధ్యాయ సిబ్బంది తోపాటు పలువురు మహేష్ కు అభినందనలు తెలిపారు.

ప్రారంభమైన క్రైస్తవుల ఉపవాస దీక్షలు

విశాలాంధ్ర-ఆగిరిపల్లి: క్రైస్తవ లోకానికి అత్యంత పవిత్రమైన కాలం లెంట్ అని పాస్టర్ కె.ఐజక్ జాన్ తెలిపారు. మండల పరిధిలోని కనసానపల్లి పరిశుద్ధ పౌలు సిఎస్ఐ చర్చిలో బుధవారం క్రైస్తవ ఉపవాస ప్రార్థనలను భక్తిశ్రద్ధలతో ప్రారంభించారు. ఈ సందర్భంగా పాస్టర్ మాట్లాడుతూ లెంట్ లోని ప్రారంభ దినం బుధవారం నుంచి ఈస్టర్ ముందు రోజు వరకు 40 రోజుల మండల కాలములో క్రైస్తవులు ఉపవాసం ఉండే రోజులు అని తెలిపారు. క్రీస్తు లోక రక్షణార్థమై శ్రమ పొందిన ఈ దినాల్లో ప్రభువు సిలువ శ్రమలను ఉపవాసం ఉండి ధ్యానించుట మంచిది అని తెలిపారు. క్రైస్తవులు ఈ 40 రోజులను గొప్ప సదవకాశం గా భావించి పవిత్ర ఉపవాస ప్రార్థనల్లో పాల్గొని ఆత్మీయ మేలులు, ఆత్మీయ బలం పొందాలని కోరారు. కార్యక్రమంలో సంఘ పెద్దలు సంఘస్తులు విశ్వాసులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

బాధ్యతలను సమర్ధవంతంగా నిర్వహించాలి

విశాలాంధ్ర-భీమవరం టౌన్: ప్రభుత్వం అప్పగించిన బాధ్యతలను సమర్ధవంతంగా నిర్వర్తించి మంచి పేరు తెచ్చుకోవాలని భీమవరం డివిజన్ ఖాజీగా నియమితులైన మొహమ్మద్ మొయిజి ఆలం ఫైజీకి ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ సూచించారు. బుధవారం స్థానిక క్యాంపు కార్యాలయంలో ఫైజికి నియామక ఉత్తర్వులను ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భీమవరం సున్ని జామియా మస్జిద్ ఫేస్ ఇమామ్ ఫైజీని ఖాజీగా ప్రభుత్వం నియమించడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో ముస్లిం కమిటీ నాయకులు షేక్ రబ్బాని, షేక్ అన్సారీ, షేక్ ఇమామ్ మొహిద్దిన్, ఎండి అస్లాం పాషా, ఎస్డి బాజీ, ఎస్.కె ముజాహిద్, ఎండి నిజాముద్దీన్ ,ఎండి సలీం, ఎండి షంషుద్దీన్, ఎండి గౌస్ మొహిద్దిన్, సయ్యద్ బాజీ, అజీజుర్ రెహమాన్, ఎండి ఇబ్రహీం, ఎండి వజీర్, అబ్దుల్ తదితర నాయకులు పాల్గొన్నారు.

అర్హులైన పేదలందరికీ ఇళ్లు, స్థలాలు ఇవ్వాలి

విశాలాంధ్ర-పెదపాడు: మండలంలోని అర్హులైన పేదలందరికీ ఇళ్లు, ఇళ్ల స్థలాలు ఇవ్వాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కె.శ్రీనివాస్ డిమాండ్ చేశారు. స్థానిక నర్రా ఆంజనేయులు భవనంలో సిపిఎం మండల సమావేశాన్ని అపార్టీ సీనియర్ నాయకులు లింగం కృష్ణారావు అధ్యక్షతన నిర్వహించారు. మండలంలోని పలు ప్రజా సమస్యలను చర్చించి తీర్మానాలు ఆమోదించారు. ఇల్లు నిర్మాణం కోసం లబ్దిదారుడికి ఇస్తున్న రూ.1లక్ష 80 వేలు ఏమూలకు సరిపోవడంలేదని రూ.5 లక్షలకు పెంచాలని కోరారు. లేకుంటే ప్రభుత్వమే ఇల్లు నిర్మించి ఇవ్వాలన్నారు. అర్హులైన పేదలందరికీ ఇళ్ల స్థలాలు ఇచ్చేలా చర్యలు చేపట్టాలని కోరారు. అర్హులైన వారందరికీ కొత్తగా రేషన్ కార్డులు మంజూరు చేయాలన్నారు. రైతాంగ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. .ఈ సమావేశంలో గుండపనేని సురేష్, పిట్టా రహేల్, మునుసూరి కొండలరావు, రెడ్డి లక్ష్మణరావు, జాన్ సాయి తదితరులు పాల్గొన్నారు.

కార్మిక వర్గంపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల దాడి

విశాలాంధ్ర - అమలాపురం : అమలాపురం మండలం సిఐటియు అనుబంధ సంఘాల ప్రజా సంఘాల ముఖ్య నాయకులు సమావేశం అమలాపురం ఎంప్లాయిస్ హోమ్ వద్ద భువనేశ్వర్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి సిఐటియు జిల్లా కార్యదర్శి జి దుర్గాప్రసాద్ ప్రతినిధిగా హాజరయ్యి ఈ మధ్యకాలంలో కార్మిక వర్గం పై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు దాడి ఏ విధంగా జరుగుతుందో వివరించారు. 2023-24 ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన బడ్జెట్ కార్మిక వర్గానికి ఎటువంటి నిధులు కేటాయించకపోవడం, కార్మిక వర్గం పట్ల కేంద్ర ప్రభుత్వానికి ఉన్నటువంటి శ్రద్ధ ఏ విధంగా ఉన్నదో రుజువైందని అన్నారు. ఏప్రిల్ 3వ తేదీన క్యాంప్ ప్రభుత్వ విధానాలు వ్యతిరేకిస్తూ చలో ఢిల్లీ సీట్ యు ఆల్ ఇండియా పిలుపునిచ్చారని ఆ పిలుపును జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. మార్చి 4వ తేదీన అమలాపురం సిఐటియు మండల మహాసభ ఎంప్లాయిస్ హోం వద్ద మధ్యాహ్నం రెండు గంటలకు జరుగుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆశ, అంగన్వాడి, మిడ్డే మిల్, బేవరేజ్ హమాలి, బిల్డింగ్ కార్మికులు సంఘాల ముఖ్య నాయకులు పాల్గొన్నారు, సువర్ణ, బి మణిమాల, కుడుపూడి దుర్గ, డి ఆదిలక్ష్మి, కెవివి సత్యనారాయణ మల్లేశ్వరరావు, భీమల్ శీను, రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

కవల పిల్లల దినోత్సవం

విశాలాంధ్ర-తణుకు: స్థానిక మాంటిస్సోరి స్కూలులో బుధవారం కవలపిల్లల దినోత్సవం (ట్విన్స్ డే) ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల లోని కవలల విద్యార్థిని, విద్యార్థులకు కళాశాల డైరెక్టర్ అనపర్తి ప్రకాశరావు పూల గుచ్చములు అందించి స్వీట్స్ పంచారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ఫిబ్రవరి 22 వ తేదీన కవలల దినోత్సవం కళాశాలనందు ఘనంగా నిర్వహిస్తునామని అన్నారు. విద్యార్థులు ఎంతో అభివృద్ధిలోనికి రావాలని, సమాజంలో మంచి పేరు ప్రఖ్యాతలు సంపాదించాలని మనసారా ఆశీర్వదించారు.

పాఠశాలల విలీనానికి అధికారుల కసరత్తు

విశాలాంధ్ర-కూచిపూడి : పదిమందిలోపు విద్యార్థులు ఉన్న ఎంపీ ఎలిమెంటరీ పాఠశా లలను కిలోమీటర్ దూరంలోపు ఉండే పాఠశాలలో విలీనపరచడానికి ప్రభుత్వం ఆదేశాలు జారీ చేయడంతో మండల స్థాయి విద్యాశాఖ అధికారులు ఆ పాఠశాల వివరాలు సేకరించి సేకరించి ఉన్నతాధికారులకు నివేదికలు పంపారు. మొవ్వ మండలంలో 1,2 తరగతులలో పదిమంది విద్యార్థుల కంటే తక్కువ ఉన్న పాఠశాలలను గుర్తించి జిల్లా విద్యాశాఖకు తెలిపారు. వివరాల ప్రకారం మండల పరిషత్ పాలనలోని ఎంపీ ఎలిమెంటరీ పాఠశాలల వివరాలు ఇవే.... మొవ్వ జె.జె.నగర్ లో7గురు, మొవ్వ (పిహెచ్‌డబ్ల్యు) అంబేద్కర్‌నగర్లో 4, నిడుమోలు లాకు పాఠశాలలో 4, నిడుమోలు శివారు వీరాయలంకలో 5, చిన ముత్తేవి రెగ్యులర్ పాఠశాలలో 4, పద్దరాయుడు తోటలో 9 మంది, కాజశివారు మట్ల మాలపల్లి ఎలిమెంటరీ పాఠశాలలో 7, అవురుపూడి(ఏ ఏ) పాఠశాలలో 4 విద్యార్థులు గల వివరాలను వాటికి సమీపంలోని పాఠశాలల వివరాలు అందజేశారు. నిడుమోలు శివారు వీరాయిలంక, కాజ శివారు మట్ల మాలపల్లి, పద్దరాయుడు తోట ఎంపీ ఎలిమెంటరీ పాఠశాలలు విలీనం అయ్యే హైస్కూల్‌కు 3 నుంచి 6 కిలోమీటర్ల దూరం వరకు ఉండటంతో భవిష్యత్తు ప్రణాళిక ఉన్నతాధికారులు తీసుకునే నిర్ణయంపై ఆధారపడి ఉంటుందని భావిస్తున్నట్లు సమాచారం. కాగా సరిపడా విద్యార్థులు లేరనే నెపంతో ప్రభుత్వం తీసుకుంటున్న అనాలోచిత నిర్ణయంపై ఉపాధ్యాయ సంఘాలు, వామపక్ష పార్టీలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయి.

పోలీస్ వ్యవస్థను వైసీపీలో విలీనం చేశారు

విశాలాంధ్ర-అవనిగడ్డ : రాష్ట్రంలో వైసీపీలో పోలీస్ వ్యవస్థను విలీనం చేశారా అన్న అనుమానం కలుగుతుందని మాజీ ఎంపీ, జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కొనకళ్ళ నారాయణరావు అన్నారు. బుధవారం అవనిగడ్డ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో విలేకరులో సమావేశంలో కొనకళ్ళ మాట్లాడుతూ రాష్ట్రంలో విధ్వంసకర అరాచకపాలన కొనసాగుతుందని అన్నారు. సోమవారం గన్నవరం తెలుగుదేశం పార్టీ కార్యాలయాన్ని వైసిపి అల్లరి ముకలు ధ్వంసం చేసిన నేపథ్యంలో దాడికి పాల్పడిన వారిని వదిలేసి దాడి చేశారని పోలీసులకు ఫిర్యాదు చేయడానికి వెళ్ళిన తెలుగుదేశం పార్టీ నేతలపై అక్రమ కేసులు బనాయించి జైలుకు పంపారన్నారు. ఇంతవరకు దాడికి పాల్పడిన వారిని ఎందుకు అరెస్ట్ చేయలేదని, గన్నవరం టీ.డీ.పి కార్యాలయంపై అసలు దాడి జరిగిందా లేదా అనేది పోలీసులు చెప్పాలని ఆయన కోరారు. దాడి చేసిన వారిపై కేసు పెట్టి అరెస్టు చేయకపోగా ప్రజాస్వామ్యాన్ని మంటకలిపేలా నియంతృత్వ పాలన కొనసాగిస్తున్నారన్నారు. రాష్ట్రంలో వై.సి.పి నేతలు కొడాలి నాని, వల్లభనేని వంశీల కంటే అభ్యంతరకర వ్యాక్యలు చేసేవారు ఎవరైనా ఉన్నారా అని ప్రశ్నించారు. ఇవన్నీ రాష్ట్ర ప్రజలు గమనిస్తున్నారు అని రానున్న ఎన్నికలలో ప్రజలు ఓటు రూపంలో తగిన గుణపాఠం చెప్తారన్నారు. ఈ సమావేశంలో మాజీ ఉపసభాపతి మండలి బుద్ధప్రసాద్, జిల్లా పార్టీ మహిళా అధ్యక్షురాలు తలశిల స్వర్ణలత, జిల్లా పార్టీ అధికార ప్రతినిధి కొల్లూరి వెంకటేశ్వరరావు, మాజీ ఎం.పి.పి బి.వి.ఎన్ కనకదుర్గ, కనకదుర్గమ్మ ట్రస్ట్‌బోర్డు మాజీ సభ్యురాలు విశ్వనాధపల్లి పాప తదితరులు పాల్గొన్నారు.

సోషల్ మీడియా ద్వారా ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

విశాలాంధ్ర- వీరవాసరం: ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను పూర్తిస్థాయిలో ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు సోషల్ మీడియాను పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ అన్నారు. ఈ మేరకు వీరవాసరం మండలానికి సంబంధించి సోషల్ మీడియా కన్వీనర్, కో కన్వీనర్లుగా నియమితులైన వారు స్థానిక క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ ను కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2019 ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని కూడా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అమలు చేస్తున్నారని, అంతేకాకుండా నవరత్న పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికి అమలు చేస్తూ ప్రతి కుటుంబం కూడా ఆర్థికంగా బలోపేతం కావాలనే లక్ష్యంతో పనిచేస్తున్నారన్నారు. ఈ క్రమంలో ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాల ను సోషల్ మీడియా ద్వారా ప్రజల్లోకి మరింతగా తీసుకెళ్లాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో వీరవాసరం మండల కన్వీనర్ ఆదిరెడ్డి వెంకట అప్పారావు, కో కన్వీనర్లు పేరాబత్తుల రవికిరణ్, పాలా నాగరాజు, ఈతకోట నాగేంద్ర వర్మ, ఇంటి రఘు తదితరులు పాల్గొన్నారు.

ఫెమినా లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత క్యాన్సర్ పరీక్ష శిబిరం

విశాలాంధ్ర - పాలకొల్లు: వసుధ ఫౌండేషన్ చైర్మన్ మంతెన వెంకటరామరాజు, పాలకొల్లు లయన్స్ క్లబ్ ఫెమినా సంయుక్త ఆర్థిక సహకారంతో విజయవాడ మణిపాల్ హాస్పిటల్స్ నిర్వహణలో బుధవారం ఉచిత క్యాన్సర్ నిర్ధారణ పరీక్ష శిబిరం, ఉల్లంపర్రు మాంటిసోరి స్కూల్ ప్రాంగణంలో జరిగింది. మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సిహెచ్ సత్యనారాయణ మూర్తి (బాబ్జి) చేతుల మీదుగా ఈ శిబిరాన్ని ప్రారంభించారు. క్యాన్సర్ ఫౌండేషన్, తమ మొబైల్ యూనిట్ తో వచ్చి, మహిళలకు బ్రెస్ట్, గర్భాశయ ముఖ ద్వారమునకు సంబంధించిన పరీక్షలు చేసారు. ఈ శిబిరంలో 300 మంది కి పైగా పరీక్షలు చేయించుకున్నారు. మామోగ్రఫీ, ప్యాప్ స్మియర్, ఈసీజీ, ర్యాండమ్ బ్లడ్ షుగర్, బీపీ, జనరల్ పరీక్షలను ఉచితంగా నిర్వహించారు. మమోగ్రఫీలో 60 మంది ప్యాప్ స్మియర్ 80 మంది ప్రత్యేక టెస్టులు చేయించుకున్నారు. ఈ కార్యక్రమంలో వసుధ ఫౌండేషన్ కన్వీనర్ పి. బుద్దరాజు, పాలకొల్లు ఫెమినా లయన్స్ క్లబ్ ప్రెసిడెంట్ ఎస్. వసంత లక్ష్మి, సెక్రటరీ ఆర్ .మీనా మణిదీప్తి, ట్రెజరర్ వి.చైతన్య, పాల్గొన్నారు. ఇంతటి మహత్తరమైన సేవా కార్యక్రమానికి వేదిక ఇచ్చి ప్రోత్సహించిన మాంటిసోరి విద్యాసంస్థల అధినేతలు సెక్రటరీ అండ్ కరెస్పాండెంట్ మద్దాల రాంప్రసాద్, డాక్టర్ సవిత ఉమెన్స్ జూనియర్ కాలేజీ సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ మద్దాల వాసు లకు పాలకొల్లు లయన్స్ ఫెమినా క్లబ్ తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

జాతీయ స్థాయికి యలమర్రు విద్యార్థులు

విశాలాంధ్ర-పెదపారుపూడి : 66వ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వ ర్యంలో విశాఖపట్నం జిల్లా, భీముని పట్నంలో జరిగిన 14 సంవత్సరం లోపు ఖోఖో బాలికల, బాలుర విభా గంలో రాష్ట్ర స్థాయిలో జరిగిన పోటీ లలో యలమర్రు జెడ్పీ పాఠశాలకు చెందిన విద్యార్థులు టి. నరేంద్రబాబు 9వ తరగతి బాలుర విభాగంలో, జి. అనిత ఏడవ తరగతి బాలికల విభాగములో జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైనరని ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయులు రావెళ్ల వరుణ కుమార్ ఒక ప్రకటనలో బుధవారం తెలిపారు. ఈ పోటీలలో నలుగురు బాలికలు, ఇద్దరు బాలురు రాష్ట్రస్థాయి పోటీలలో ప్రశంసా పత్రాలు అందుకున్నారని ఆయన వివరించారు. ఈ విద్యార్థులకు శిక్షణ ఇచ్చిన వ్యాయామ ఉపాధ్యాయుడు పి ఎస్. సోమేశ్వరరావును, విద్యార్థులను, ఉపాధ్యాయులు పి.సత్యనారాయణ, వి. సాంబశివరావు, పి. అంబేద్కర్, వి. పద్మావతి, బి ఎన్. మల్లేశ్వరరావు, ఎస్. కరుణ కుమార్, తదితరులు అభినందించారు.

దేశ సేవలో స్కాట్స్ అండ్ గైడ్స్ ముందుండాలి

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): దేశసేవలో స్కాట్స్ అండ్ గైడ్స్ ముందుండా లని విజయవాడ నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మి అన్నారు. బుధవారం భవానీపురం లోని నేతాజీ హైస్కూల్లో వరల్డ్ స్కాట్స్ అండ్ గైడ్స్ థింకింగ్ డే సెలబ్రేషన్స్ నిర్వ హించారు. ముఖ్యఅతిథిగా మేయర్ రాయన భాగ్యలక్ష్మి పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేశారు. అనంతరం స్కాట్స్అండ్ గైడ్స్ ఫౌండర్ రాబర్ట్ స్టీవెన్ సన్ స్మిత్ బెడెన్ పవెల్, ఆయన సతీమణి రీటా స్మిత్ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. మేయర్ కు స్కూల్ ప్రిన్సిపాల్ కే.అరుణకుమారి పూల మొక్కను బహుకరించారు. మేయర్ మాట్లాడుతూ విద్యార్థులు స్కాట్స్ అండ్ గైడ్స్, ఎన్‌సిసి, ఎన్ఎస్ఎస్ విభాగాల్లో చేరి సోషల్ సర్వీస్ కార్యక్రమాల్లో పాల్గొని దేశానికి, రాష్ట్రానికి సేవలు అందించాలని అన్నారు. ఆంధ్ర ప్రదేశ్ స్టేట్ భారత్ స్కాట్స్ అండ్ గైడ్స్ అసిస్టెంట్ స్టేట్ కమిషనర్ డి. ప్రసాద్ మాట్లాడుతూ ప్రపంచాన్ని శాంతియుతంగా ఉంచేందుకు స్కాట్స్ అండ్ గైడ్స్ సేవలు ఎంతో ఉపయోగకరంగా ఉంటున్నాయని చెప్పారు. ఆపదలో ఉన్న వారిని, తోటి వారిని ఆదుకోవడమే స్కాట్స్, గైడ్స్ లక్ష్యమని ఆయన అన్నారు విద్యార్థి దశలోనే స్కాట్స్ అండ్ గైడ్స్ లో చేరడం వలన క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలు అలవర్చుకొని దేశానికి సేవలు అందించాలని అన్నారు. ఈ కార్యక్రమాన్ని ఇంత ఘనంగా నిర్వహించిన నేతాజీ హై స్కూల్ చైర్మన్ కె. తిరుపతిరెడ్డిని ఆయన అభినందించారు. నేతాజీ హై స్కూల్ స్కాట్స్ అండ్ గైడ్స్ విద్యార్థులు ప్రతిష్టాత్మకమైన రాజ పురస్కారం అవార్డుకు ఎంపిక అయ్యారని ,త్వరలోనే రాష్ట్రపతి చేతుల మీదుగా పురస్కారం అందుకుంటారని ఆయన వివరించారు. ప్రముఖ న్యాయవాది బాయన హేరంబకుమార్ అధ్యక్షత వహించిన ఈ కార్యక్రమంలో ఏపీబిఎస్ జి ప్రముఖులు కెపిఆర్ బి.శర్మ, డి ఎల్, నారాయణ, ఇండియన్ నేవీ అవార్డు గ్రహీత షేక్ మస్తాన్, రిటైర్డ్ ఆర్మీ అధికారి కేకే. నరసింహారావు, వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ నాయకులు ఎస్కే అబ్దుల్ కరీం, నేతాజీ హైస్కూల్ డైరెక్టర్లు కే. రాజేష్, కే .దినేష్ తదితరులు పాల్గొన్నారు.